జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం, మే 25 2025 www.prajajyothinews.com పేజీలు :10



# ఎమ్మెల్యే ను కలిసిన నూతన ఎమ్మార్వో వీర బాయి





## రాజీవ్ శాంతినగర్ ఎత్తి పోతల పథకం

# యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- లిఫ్ట్ ద్వారా 5000 ఎకరాలకి శాశ్వతంగా సాగునీరు
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

అనంతగిరి, మే 24 (ప్రజాజ్యోతి) రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం అనంతగిరి మండలం శాంతినగర్ లోని పాలేరు వాగుపై 52 కోట్ల రూపాయలతో నిర్మించే రాజీవ్ శాంతి నగర్ ఎత్తి పోతల పథకంను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చే శాంతి నగర్ లిఫ్ట్ ని ప్రారంభించటం జరిగిందని 2016 తరువాత లిఫ్ట్ పని చేయటం లేదని గత ఆగస్టు 30 న వచ్చిన వరదతో పుంపు హౌస్ దెబ్బ తినదని తెలిపారు.ఎంత పెద్ద వరద ఉధృతినైనా తట్టుకునేలా శాశ్వతంగా

## ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు

# కృషి చేయాలి



### - శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మే 24, ( ప్రజాజ్యోతి ):బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు.శనివారం మిర్యాల గూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఐదు రోజుల నుంచి ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ జూన్ 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని, విద్యార్థుల ప్రతి ఇంటికి ఉపాధ్యాయులు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న

## ఎన్నికల హామీలన్నీ ప్రభుత్వం

# అమలు చేయాలి

- కమ్యూనిస్టులు ఉద్యమాలు చేపట్టాలి
- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



## ఎస్ఎల్బీసీ పనులను పునః ప్రారంభించి

# మా హయంలోనే పూర్తి చేస్తాం

- 44 కిలోమీటర్ల ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం భూమిని డెన్మార్క్ నుండి హెలికాప్టర్ తెప్పించి ఎలక్ట్రో మాగ్నెటిక్ సర్వే చేయించనున్నాం
- కృష్ణా నది జలాల్లో 70% తెలంగాణకు ఇవ్వాలని కృష్ణ బచావత్ ట్రిబ్యునల్ ముందు ఉంచాం
- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు ఇచ్చేలా ప్రాధాన్యత క్రమంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



## ఆలేరులో నల్లమల్ల గిరిప్రసాద్ 29వ వర్ధంతి సభ

**గిరి ప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు**



**ఆలేరు, మే 24 ( ప్రజా జ్యోతి):**భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) స్వతంత్ర సమరయోధుడు నల్లమల్ల గిరిప్రసాద్ 29వ వర్ధంతి ఆలేరులోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నల్లమల్ల గిరిప్రసాద్ జీవితాంతం కార్మికులు, రైతులు, కూలీల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేశారు. ప్రభుత్వాలకు ఎదురెళ్లి సిపిఐ సిద్ధాంతాన్ని అమలు చేసేలా ప్రజల కోసం పోరాటం చేశారు. ఆయన నమ్మిన మార్గాన్ని మనం కొనసాగించాలి  అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు ఆంజనేయులు, ఆలేటి పూలమ్మ, తుమ్మల నాగమణి, రమ జాంగిర్, బి. సుశీల, సామి తదితరులు పాల్గొన్నారు. వర్ధంతి సందర్భంగా నేతకు ఘన నివాళులు అర్పించారు.

## ఆలేరు లో సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సదస్సు

**- ఫహల్గామ్ ఘటనపై విచారణకు డిమాండ్   ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని కోరిన జిల్లా కమిటీ**

**ఆలేరు, మే 24**:సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గంలోని గుండ్లగూడెం వద్ద ఉన్న కె.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జిల్లా స్థాయి సదస్సు  నిర్వహిస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్దన్ విలేకరులకు తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ఫహల్గామ్ హత్యలపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపేందుకు కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. మావోయిస్టులు ఇప్పటికే మూడు సార్లు మోడీ ప్రభుత్వానికి లేఖలు వ్రాసినా, ప్రభుత్వం స్పందించకుండా ఎన్‌కౌంటర్ పేరుతో ప్రాణాలతో పట్టుకొని చంపుతున్న విధానం అమానుషం అని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ అటవీ సంపదను కొల్లగొట్టేందుకు ఆదివాసీలు, అడవి ప్రజలు, మావోయిస్టులను లక్ష్యంగా చేసుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగులు, దళితులు, మైనారిటీ సామాజిక వర్గాలు అధిక సంఖ్యలో హాజరై ఈ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు పీ.ఓ.డబ్ల్యూజే జాతీయ నాయకురాలు వి. సంధ్య ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఆమెతో పాట  రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి, సీపీఐ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శులు గోద శ్రీరాములు, ఎం.డి. జహంగీర్, ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి కందుల శంకర్, సీపీఐ(ఎం.ఎల్) డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి తుంగ కుమార్ తదితరులు హాజరవుతారని తెలిపారు.

## ఆలేరు నూతన తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మీసేవ నిర్వాహకులు

**ఎమ్మార్వో కు శాలువాతో సత్కరిస్తున్న మీసేవ నిర్వాహకులు**



**ఆలేరు, మే 24**:ఆలేరు మండల తహసిల్దార్ గా నియమితులైన  ఆంజనేయులు ను శనివారం మీసేవ నిర్వాహకులు మండల తహసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తో స్నేహపూర్వక వాతావరణంలో మాట్లాడి, ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా తమ సహకారం అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు చిక్క శ్రవణ్ కుమార్, నయీముద్దీన్, సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల వృత్యంతర  శిక్షణ కార్యక్రమం ముగింపు

**- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**- మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య**




**పాలక వీడు, మే 24(ప్రజా జ్యోతి):**పాలకవీడు మండల కేంద్రంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య మాట్లాడుతూ, "ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థులు. తమ వృత్తిలో నైపుణ్యాలు పెంపొందించుకుంటూ విద్యార్థులకు బోధనను సులభంగా అర్థమయ్యే రీతిలో అందించాలి. విద్యార్థులను సర్వతోముఖ అభివృద్ధితో తీర్చిదిద్దే బాధ్యత మన మీద ఉంది," అని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన బడిబాటను ప్రతి పాఠశాలలో ఘనంగా నిర్వహించి, విద్యార్థుల అడ్మిషన్లు పెంచి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వారు వివరించారు. పాఠశాల విద్యను గ్రామ స్థాయిలోనే బలంగా నిలిపేందుకు ఉపాధ్యాయులు ముందుండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యను బలోపేతం చేయాలంటే ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచే కార్యక్రమాలు అత్యవసరం. ఉపాధ్యాయుల నైపుణ్యాల శిక్షణతోపాటు, సమగ్ర చర్యల ద్వారా నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యం నెరవేరుతుంది ఈ కార్యక్రమంలో మండల  రిసోర్స్ పర్సన్స్ గుగులోతు బాబు, షేక్ యూసుఫ్, ధర్మరాజు, మొక్క.రమేష్, కిరణ్,వీరనాగరాజు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం విద్యారంగానికి నూతన ఉత్సాహాన్ని అందించిందని పేర్కొన్నారు.

# రాజీవ్ శాంతినగర్ ఎత్తి పోతల పథకం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**- లిఫ్ట్ ద్వారా 5000 ఎకరాలకి శాశ్వతంగా సాగునీరు**

**- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**అనంతగిరి, మే 24 (ప్రజాజ్యోతి)**          రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం అనంతగిరి మండలం శాంతినగర్ లోని పాలేరు వాగుపై 52 కోట్ల రూపాయలతో నిర్మించే రాజీవ్ శాంతి నగర్ ఎత్తి పోతల పథకంను మంత్రి పరిశీలించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చే శాంతి నగర్ లిఫ్ట్ ని ప్రారంభించటం జరిగిందని 2016 తరువాత లిఫ్ట్ పని చేయటం లేదని గత ఆగస్టు 30 న వచ్చిన వరదతో పుంపు హౌస్ దెబ్బ తినదని  తెలిపారు. ఎంత పెద్ద వరద ఉధృతినైనా తట్టుకునేలా శాశ్వతంగా ఉండేలా గత పంపు హౌస్ కంటే 3 మీటర్ల ఎత్తులో రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ నిర్మించటం జరుగుతుందని దీని ద్వారా అనంతగిరి మండలంలోని 7 గ్రామాలలో 3129 ఎకరాలు, కోదాడ మండలం లోని 3 గ్రామాల పరిధిలో 1781 ఎకరాలు మొత్తం 5000 ఎకరాలు తీవ్ర కరవు వచ్చిన పాలేరు వాగు నుండి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకొని రావటం జరుగుతుందని తెలిపారు. పాలేరు రిజర్వాయర్ కి సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు,అలాగే మున్నేరు నీరు ని పాలేరు కి తరలించి సాగు నీరు వదలటం జరుగుతుందని తెలిపారు. శాంతి నగర్ లో పాలేరు వాగుపై ఇప్పుడు ఉన్న చెక్ డ్యామ్ వల్ల ఉపయోగం లేదని మరొక చెక్ డ్యామ్ నిర్మిస్తామని అన్నారు. రైతులకి పైపులు భూమికింద నుండి పోయిన నష్టపరిహారం చెల్లిస్తామని, ఎత్తి పోతల పథకానికి, చెక్ డ్యామ్ కి రాజకీయాలకి తావు లేకుండా రైతులు సహకరించాలని మనం అందరం కలిసి అద్భుతమైన ఎత్తిపోతల పథకం నిర్మించుకుందాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్ హిమబిందు, కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- సబ్ కలెక్టర్ కు సేవాలాల్ సేన వినతి**

**మిర్యాలగూడ, మే 24,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలో ని సాగర్ రోడ్డు లో ట్రాఫిక్ ఆంక్షలు పేరుతో తోపుడు బండ్లు,డబ్బాలు తొలగించటంతో ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సేవాలాల్ సేన నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ధనావత్ ప్రకాష్ నాయక్ డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన ఆధ్వర్యంలో శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో డి ఏ ఓ శ్రీనివాస్ శర్మకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.  ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ యంత్రాంగం చిరు వ్యాపారుల పై చేస్తున్నటువంటి దౌర్జన్యం దాడులు ఆపాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ అధికారులు వాళ్లకు ప్రత్యమ్నాయ మార్గం చూపించి,ఉపాధి కల్పించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే రాజీవ్ యువ వికాసం అనే పథకంలో వారికి కుటుంబానికి 4లక్షలు సబ్సిడీ రుణ సదుపాయం కల్పించి, వాళ్ళని ఆదుకోవాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా రోడ్డుపై జీవన ఉపాధి కొనసాగిస్తున్నటువంటి వాళ్లకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. బడా వ్యాపారులకు,పెద్ద షాపింగ్ మాల్స్ లకు వత్తాసు పలుకుతూ చిరు వ్యాపారులపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రజా ప్రభుత్వం అంటే పేద ప్రజలపై దాడి చేయడమే నా అని ప్రశ్నించారు. ప్రజా సంఘాలన్నీ చిరు వ్యాపారులకు మద్దతుగా ఉండాలన్నారు. చిరు వ్యాపారులకు న్యాయం జరిగేంత వరకు సేవాలాల్ సేన వాళ్లకు మద్దతుగా, అండగా పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో  సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు సచిన్ నాయక్,సేవాలాల్ సేన నాయకులు రాందాస్ నాయక్,బాబు,సురేష్,గిరి,వెంకటేష్ లింగా నాయక్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగా రేషన్ కార్డులు మంజూరైనవారు ఉచిత కరెంట్, సబ్సిడీ గ్యాస్ కు అర్హులు

## - ప్రజాపాలన సేవా కేంద్రంలో నమోదు చేయించుకుంటే చాలు

## - ఎంపిడిఓ శేషగిరి శర్మ

**మిర్యాలగూడ, మే 24,( ప్రజాజ్యోతి ):** కొత్తగా మంజూరైన రేషన్ కార్డు లబ్ధిదారులు ప్రజాపాలన ఆరు గ్యారెంటీ పథకానికి అర్హులవుతారని ఎంపీడీవో శేషగిరి శర్మ తెలిపారు. శనివారం స్థానికంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న 500 లకు సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు బిల్లు తదితర పథకాలకు అర్హులుగా ఆమోదించబడతారన్నారు. ఈ పథకం కోసం ఇంతకు పూర్వం 2024 యందు దరఖాస్తు చేసుకొని రేషన్ కార్డు లేని వారికి పై పథకాలు అమలు కాలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను జారీ



చేసినందున నూతనంగా జారీ చేసిన రేషన్ కార్డులకు ప్రజా పాలన పోర్టల్ కు అనుసంధానం చేయడం జరిగిందన్నారు. కాబట్టి పైనతెలిపిన పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారికి సబ్సిడీ వర్తిస్తున్నదన్నారు. కావున కొత్తగా మంజూరైన రేషన్ కార్డుదారులు పైన తెలిపిన పథకాలు అర్హులై ఉండి ప్రజాపాలన యందు దరఖాస్తు చేసుకొని ఉండినట్లయితే మండల ప్రజా పరిషత్తు కార్యాలయమునకు వచ్చి ప్రజా పాలన సేవా కేంద్రం యందు నమోదు ఎడిట్ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

# ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయాలి

## - శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, మే 24, ( ప్రజాజ్యోతి ):** బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఐదు రోజుల నుంచి ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ జూన్ 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని, విద్యార్థుల ప్రతి ఇంటికి ఉపాధ్యాయులు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను తెలియజేయాలన్నారు. ఉపాధ్యాయుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని పాఠశాలలలో విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేసిన ఉపాధ్యాయులను గుర్తించి ఉపాధ్యాయ దినోత్సవం రోజు కనివిని ఎరుగని రీతిలో సన్మానిస్తామని అన్నారు. ఈ పోటీలో ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని సూచించారు. మండల రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన ఎనిమిది మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మండల విద్యాధికారి లావూరి బాలు రిసోర్స్ పర్సన్స్ మక్బూల్ అలీ, గులాం అహ్మద్, అంబటి శ్రీను శ్రీనివాస్ రెడ్డి, సైదిరెడ్డి సాగరయ్య తులసి రామ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ఆపరేషన్ కగార్ ను వెంటనే అపాలి

## - బి ఆర్ యస్ యువజన నాయకుడు పెరుమాల్ల సతీష్

**పాలక వీడు, మే 24 ( ప్రజా జ్యోతి ):** అడవుల్లోని ఖనిజాలను దోచుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం నక్సలైట్లను చంపుతుంది అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. శనివారం రోజు పాలకీడు మండల కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతోటి అడవుల్లో ఉన్న నక్సలైట్లను ఈ కేంద్ర ప్రభుత్వం బలగాల తోటి ఊచకోత కోస్తున్నారు అని మండిపడ్డారు. ఈ దేశం పుట్టిన దగ్గర నుండి కూడా నక్సలైట్లు అడవుల్లో ఉన్నారు. గత ప్రభుత్వాలు ఏవి కూడా నక్సలైట్లపై ఇలా యుద్ధం చేస్తూ చంపలేదు. ఈ బీజేపీ ప్రభుత్వం నక్సలైట్లన చంపడమే వాళ్ళ పనిగా పెట్టుకోవడం చాలా దుర్మార్గం అసలు నక్సలైట్లను ఎందుకు చంపుతున్నారు అనే ప్రశ్న ఈ దేశ ప్రజలలో మొదలైంది. అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను, అడవి సంపదను, ఈ కార్పోరేట్ శక్తులకు ఆదాని, అంబానీలకు కట్టబెట్టడానికి అడవుల్లోని నక్సలైట్లను ఈ కేంద్ర ప్రభుత్వం చంపుతుంది అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఆపేసి, కేంద్ర బలగాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో మంద నాగయ్య, కోటయ్య, వీరబాబు, మురళి, కరుణాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## పీసీసీ అధ్యక్షుడు భూమా మహేష్ కుమార్ గౌడ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నీలం దంపతులు

### - మహేష్ కుమార్ గౌడ్ కు శాలువాతో సత్కరిస్తున్న నీలం దంపతులు



**ఆలేరు, మే 24(ప్రజా జ్యోతి):** పీసీసీ అధ్యక్షుడు భూమా మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, ఆమె భర్త నీలం దంపతులు శనివారం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం పద్మ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి అభినందనలు తెలియజేశారు.

## వానకాలం సాగు సన్నద్ధతపై ఆలేరు వ్యవసాయ శాఖ సమావేశం

### అధికారులతో మాట్లాడుతున్న ఏ డి ఏ పద్మావతి



**ఆలేరు, మే 24(ప్రజాజ్యోతి):** ఆలేరు మండలంలో వానాకాలం సాగు సన్నద్ధతపై అవగాహన కల్పించేందుకు శనివారం వ్యవసాయ శాఖ డివిజన్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (ఏడీఏ) పద్మావతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులతో మాట్లాడుతూ వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ముందుగానే అందుబాటులో ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని వేగవంతంగా కొనసాగించాల్సిన అవసరం ఉందని, ప్రతి రైతు నామినేషన్ పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో డివిజన్ వ్యవసాయ అధికారులు శ్రీనివాస్, కీర్తి, పాండురంగం, పూజ మరియు టెక్నికల్ ఏవోలు సుజాత, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన నూతన ఎమ్మార్వో వీర బాయి



**చౌటుప్పల్, మే 24 ( ప్రజా జ్యోతి )** చౌటుప్పల్ ఎమ్మార్వో వీరబాయి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మునుగోడు క్యాంపుకార్యాలయం లో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కు ఎమ్మార్వో వీరబాయి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మార్వోకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని, ఉద్యోగ విధుల నిర్వహణలో ప్రజల మెప్పు పొందాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ ఏఎంసి చైర్మన్ ఉ బ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాణాల రాంరెడ్డి పాల్గొన్నారు.

# వీరం రెడ్డి వీరారెడ్డి మృతి బాధాకరం.

**-కోదాడ మాజీ శాసనసభ్యుడు బొల్లం మల్లయ్య యాదవ్**



**మునగాల మే 24 (ప్రజా జ్యోతి):-**మునగాల మండలం కృష్ణానగర్ గ్రామానికి చెందిన వీరం రెడ్డి వీరారెడ్డి మృతి బాధాకరమని కోదాడ శాసనసభ్యుడు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు తోగరు రమేష్ ,బిఆర్ఎస్ జిల్లా నాయకులు, పిఎసిఎస్ చైర్మన్ కందికొండ సత్యనారాయణ ,మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ ,వ్యవసాయ సమితి అధ్యక్షులు సుంకరి అజయ్ కుమార్, ఎల్పి రామయ్య ,కాంగ్రెస్ పార్టీ బరాకతి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సామెల్ యువ నాయకుడు పాషా పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయానికి సంఘీభావంగా

# ఆలేరు పట్టణంలో తిరంగా ర్యాలీ

**- భారత త్రివిధ దళాలకు గౌరవ వందనం - యువత పాల్గొనాలన్న అయిలి సందీప్ గౌడ్ పిలుపు**



**ఆలేరు, మే 25(ప్రజా జ్యోతి):** దేశ భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టి ఆపరేషన్ సింధూర్ ద్వారా శత్రు శిబిరాల్లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన భారత త్రివిధ దళాల విజయానికి సంఘీభావంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఈరోజు (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బిజెపి యువజన నాయకుడు ఆయిల్ సందీప్ గౌడు అన్నారు.
స్థానికంగా వివేకానంద విగ్రహం వద్ద ప్రారంభమై దుర్గామాత ఆలయం వరకు ఈ ర్యాలీ కొనసాగనుంది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకుడు అయిలి సందీప్ గౌడ్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు గౌరవం తెలియజేయడం ప్రతి పౌరుడి బాధ్యత. ఈ ర్యాలీలో కుల, మత, రాజకీయ పార్టీ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత అధిక సంఖ్యలో పాల్గొనాలి అని పేర్కొన్నారు. జవాన్ల త్యాగాలకు గుర్తుగా నిర్వహించే ఈ తిరంగా సంఘీభావ యాత్రను విజయవంతం చేయాలని, జాతీయతపై అంకితభావాన్ని చాటుదామని అయిలి సందీప్ గౌడ్ గారు ప్రజలను పిలుపునిచ్చారు.

# పార్టీలతో సంబంధం లేకుండా ఇండ్లు మంజూరు చేయాలి

**- నిజమైన పేదల పక్షాన బి ఆర్ ఎస్ పోరాడుతుంది**

**- మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి**



**సంస్థాన్ నారాయణపురం, మే 24, (ప్రజాజ్యోతి) :** పార్టీలతో సంబంధం లేకుండా ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒకటి అని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఇప్పటివరకు అమలు చేయలేదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో నింపుకున్నారని విమర్శించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులతో అధికారులు చర్చలు జరపడం లేదన్నారు. పేరుకే ఇందిరమ్మ కమిటీ సభ్యులు నియమించి కాంగ్రెస్ పార్టీ ఇష్టం వచ్చినట్లుగా ఇందిరమ్మ ఇండ్లను ఎంపిక చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుందని ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో చర్చించి గ్రామంలో తిరిగి నిజమైన పేదలకు ఇండ్లను మంజూరు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పేర్ల జాబితాలను గ్రామపంచాయతీ, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు మంజూరు అయ్యేవరకు బిఆర్ఎస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుందని శ్రీహరి ప్రకటించారు.

# ఎన్నికల హామీలన్నీ ప్రభుత్వం అమలు చేయాలి

**- కమ్యూనిస్టులు ఉద్యమాలు చేపట్టాలి**

**- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**



**మిర్యాలగూడ, మే 24, ( ప్రజాజ్యోతి ):**ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని సిపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేయాలన్నారు. నిత్యం ప్రజలను అంటిపెట్టుకొని ఉండాలన్నారు.వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకోవాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, గృహలక్ష్మి కింద మహిళలకు ఆర్థిక సహాయం, గ్యాస్ పై 500 రూపాయలు సబ్సిడీ వెంటనే అమలు చేయాలన్నారు. దీని కోసం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. ఇప్పుడు తండ్రి, కూతుర్ల లేఖ హాట్ టాపిక్ గా మారిందని వారి మధ్యలో ఉన్న సమస్య ప్రజలకు అవసరం లేదన్నారు. ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంపై శ్రద్ధ పెట్టకుండా అందాల పోటీల పేరిట కోట్లు ఖర్చు చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, వన్ టౌన్ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి, టూ టౌన్ కార్యదర్శి బావాండ్ల పాండు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణ రావు, తిరుపతి రామ్మూర్తి, దేసిరాం నాయక్, కోడిరెక్క మల్లయ్య, అరుణ, పాపి రెడ్డి, గోవర్ధనా, కరిమున్నిసా బేగం, రామచంద్ర, పల్లా బిక్షం, ఏసు, కరీం, వజీర్, రామారావు, శివ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ గురుకులాలు ఏత్తివేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

**- ఎస్ ఎఫ్ ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్**



**మిర్యాలగూడ,మే 24, ( ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలలు ఏత్తివేయాలనే నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డివిజన్ అధ్యక్షులు మూడవత్ జగన్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.శనివారంమిర్యాలగూడలో జగన్ నాయక్ మాట్లాడుతూరాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా అణాగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోందన్నారు.నేడు కార్పోరేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉన్నాయన్నారు. వాటిని ఇప్పుడు ఏత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతారన్నారు.ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని ఈ గురుకులాలను కొనసాగించాలని, పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమేగురుకులాలఎత్తివేయాలనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామన్నారు.

# విజయవంతంగా ముగిసిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ

**- ఏకపాత్రాభినయం ద్వారా సామాజిక చైతన్యం కలిగించిన ఉపాధ్యాయుడు కోట శ్రీనివాస్ రావు**



**ఆలేరు, మే 24(ప్రజాజ్యోతి):** ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మే 20 నుండి 24వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి వృత్యంతర శిక్షణా కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసిందని మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి విలేకరులకు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో చివరి రోజైన ఈరోజు మంతపురి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కోట శ్రీనివాస్ రావు ధనిక%-%పేద తేడా ఉండకడదు, కుల, మత కలహాలు అనవసరం అనే సందేశంతో ఏకపాత్రాభినయం ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల్లోనూ మానవతా విలువల పట్ల చైతన్యం పెంపొందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి కోట శ్రీనివాస్ రావును శాలువాతో సత్కరించి అభినందించారు. అలాగే ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ఆర్‌పీలు, ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది, సీఆర్‌పీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, శోభారాణి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, చిట్టిబాబు, దశమంత్ రెడ్డి, శివాయ్ నమః, సురేష్, స్వాతి, సతీష్, నరేష్, చైతన్య, రాధిక, తిరుపతి, శ్రీను, పరశురాములు, బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగీరథ పుట్టినరోజు వేడుకలు



**రామన్నపేట మే 24 ప్రజా జ్యోతి** ఘనంగా మొదటి భగీరథ పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన నాయనమ్మ తాతయ్య శనిగర పద్మ వీరేందర్, అమ్మమ్మ తాతయ్య డికొండ ఉమారాణి సుధాకర్, తల్లిదండ్రులు శనిగర సారిక సుజన్, కుమార్, కేకుల కట్ చేసి ఆశీర్వదించినారు లచ్చిం భాయ్, అశోక్ కుమార్ మీరాబాయి, నర్సింగ్ రావు , రాజేందర్ వనిత, వాళ్లతోపాటు కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన లవణం చంద్రకళ, ఉపేందర్ జానకి, నరేంద్ర పావని, ఉష, జ్యోతి, ఠాగూర్ విశ్వసాయి, ఉమేష్, హర్షిని, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులకు సన్మానం

**చిట్యాల మే 24 (ప్రజా జ్యోతి)** లయన్స్ క్లబ్ అఫ్ చిట్యాల ఆధ్వర్యంలో చిట్యాల మండలంలోని 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను చిట్యాల పట్టణంలోని జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించి నగదు ప్రోత్సాహం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో సైదా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం క్లబ్ చేస్తున్న సేవ కార్యక్రమాలను అభినందిస్తు, ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తు లో ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కోసం ఇటువంటి కార్యక్రమాలుకొనసాగుతాయని ఉపాధ్యాయులు తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.అనంతరం కార్యక్రమానికి సహకారం అందించిన ఉపాధ్యక్షులు పాటి మాధవ రెడ్డి, డైరెక్టర్ లు కంభంపాటి సతీష్,మునుగోటి స్వామి,కార్యదర్శి నర్సింహా గౌడ్ రేగులగడ్డ లకి సన్మానం చేయడం జరిగింది. ఈ




కార్యక్రమం లో ఎల్ ఎన్. కరుణాకర్ గౌడ్ పంతంగి, లక్ష్మయ్య పొన్నం,భాస్కర్ రెడ్డి వరకాంతం,భాస్కర్ గౌడ్ గంగపురం,రంగా వెంకన్న, మేడిశెట్టి శ్రవణ్, ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన కుంభం నర్సిరెడ్డి



**చిట్యాల మే 24 (ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో నిర్వహిస్తున్న వేసవి హాకీ శిక్షణ శిబిరాన్ని నల్గొండ జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కుంభం నర్సిరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 14 గ్రామాలలో వివిధ క్రీడలలో విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని గ్రామీణ ప్రాంతంలో ఉండే విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించడానికి వేసవి శిక్షణ శిబిరాలను ప్రభుత్వం చేపట్టిందని గ్రామీణ ప్రాంతాల్లో ఉండేటువంటి క్రీడా స్ఫూర్తిని వెలికితీయడమే ముఖ్య ఉద్దేశమని విద్యార్థుల్లో క్రీడల పట్ల ఎక్కువ ఆసక్తి చూపించడంతోపాటు క్రీడలలో ఉండే మెలుకువలను విద్యార్థులు ఈ ఉచిత హాకీ శిక్షణ శిబిరంలో నేర్చుకుంటారని అన్నారు. అంతే కాకుండా క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,క్రీడల వల్ల స్నేహభావాన్ని పెంపొందించుకోవచ్చని, సమాజంలో క్రమశిక్షణతో ఎలా మెలగాలో తెలియజేస్తాయని అన్నారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ శిబిరం పర్యవేక్షకుడు (పిఈటి) గంగాపురం రాము, సీనియర్ క్రీడాకారుడు ఎలుగు చంద్రశేఖర్,వ్యాయామ ఉపాధ్యాయులు ధర్మేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఆపాలి

**- నక్సల్స్ తో తక్షణం శాంతి చర్చలు జరపాలి**

**- చర్చలు జరుపుతామంటే కాల్చి చంపడం హేయం**

**- నల్లమల గిరి ప్రసాద్ 29వ వర్ధంతి లో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు**



**సంస్థాన్ నారాయణపురం, మే 24, (ప్రజాజ్యోతి) :** నక్సలైట్ల పై నరమేధం సృష్టిస్తున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం దిగవంగత సిపిఐ జాతీయ నాయకుడు నల్లమల్ల గిరి ప్రసాద్ 29 వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన మండల సమావేశంలో మాట్లాడుతూ శాంతి చర్చలకు సిద్ధమని నక్సలైట్లు ఓ పక్క ప్రకటిస్తున్న దానిని లెక్క చేయకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నల్లమలలో నరమేధం సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. దండకారణ్యంలో కాల్పుల మోతలతో అక్కడి అమాయక గిరిజన ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చత్తీస్గఢ్, తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు ప్రాంతాలలో ఉన్న నల్లమల్ల అటవీ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం యుద్ధ వాతావరణం సృష్టించిద్దన్నారు. నక్సలైట్లను అంతమొందించడమే లక్ష్యంగా గిరిజనులను భయభ్రాంతులకు గురి చేయడం సామాన్య సమంజసం కాదన్నారు. ఈ దాడులలో అమాయక ఆదివాసీలు బలి అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నక్సలైట్లు శాంతి చర్చలకు సిద్ధమని, కాల్పుల విరమణ ను పాటిస్తున్నట్లుగా ప్రకటించినా బిజెపి ప్రభుత్వం కాల్చి చంపడం సరి అయింది కాదని ఆరోపించారు. సిపిఐ కార్యకర్తలు ప్రజా సమస్యలను ఎజెండాగా తీసుకొని పోరాడాలన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, నాయకులు వీరమల్ల యాదయ్య, సుర్వి నరసింహ, మంచాల జంగయ్య, దుబ్బాక సంజీవ, కొప్పు సుధాకర్, ముత్యాల అంజయ్య, మన్నే భీమారెడ్డి, గుండు నరసింహ, కుర్ర శంకర్, భీమనపల్లి గాలయ్య, కే లచ్చు, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలను పెంచి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**- చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, మే 24 (ప్రజాజ్యోతి)** అన్ని కొనుగోలు కేంద్రాలలో హమాలీలను పెంచి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున భూదాన్ పోచంపల్లి మండలంలోని శివారెడ్డి గూడెం, ఇంద్రియాల, గోస్కొండ గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు రామలింగంపల్లి శివారులోని కన్యకా పరమేశ్వరి రైస్ మిల్ ని సందర్శించి ధాన్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రైస్ మిల్లర్లు లారీలను త్వరగా దిగుమతి చేసుకునే విదంగా చర్యలతో పాటు ధాన్యాన్ని నిలువ ఉంచేందుకు మెహర్ నగర్ లోని ప్రభుత్వ గిడ్డంగని వారికి కేటాయించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్ఐ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాబోయే కష్టాలు గుర్తించి... ముందస్తు మరమ్మత్తులు చేయిస్తున్న గోదాల జానకి రామ్ రెడ్డి



**మిర్యాలగూడ, మే 24,( ప్రజాజ్యోతి ):** నిరంతరం కాలనీ వాసుల సంక్షేమమే ధ్యేయంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్న వార్డ్ గోదాల జానకిరామ్ రెడ్డి రాబోయే వర్షాకాలంలో కరెంటు ఇక్కట్లు తలెత్తకుండా ముందస్తు చర్యలు ప్రారంభించారు. పట్టణంలోని కృష్ణ కాలనీ, మారం టవర్స్ ఏరియాలలో మున్సిపల్ సిబ్బంది సహకారంతో వీధి దీపాలను మరమ్మత్తులు చేయించడమే కాకుండా, విద్యుత్ తీగలకు అడ్డుగా పెరిగిన చెట్లను మున్సిపల్ ల్యాడర్ సహకారంతో పూర్తిగా తొలగించి వేశారు. ప్రతి సీజన్లో కొమ్మలు విరిగిపడి విద్యుత్ సరఫరా లో తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాటిని నివారించేందుకు చర్యలు చేపట్టినట్లు 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట రాథోడ్ శ్రీనివాస్, దీప సైదిరెడ్డి, శంకర్, ఉపేందర్, కాలనీవాసులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

**- సూపరింటిండెంట్ ను సన్మానించిన బీసీ జేఏసీ నాయకులు**




**మిర్యాలగూడ, మే 24, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడపట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని బీసీ జేఏసీ నాయకులు బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజు, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్,సురేష్, బాబు సుదర్శన్ లు అన్నారు. శనివారంఏరియా ఆసుపత్రిలోని డాక్టర్లు రమణారెడ్డి, చైతన్య లు తుంటి మార్పిడి సర్జరీలు, మోకాలు చిప్పల మార్పిడిలు, 40 ఆపరేషన్ లు విజయవంతంగా చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్ సమరద్ కు బీసీ జేఏసీ నాయకులు శాలువాతో సన్మానించారు. కార్పొరేట్ హాస్పిటల్స్ కు దీటుగా మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి ఆపరేషన్లు జరుగుతున్నాయన్నారు. పేద ప్రజలందరూ ఏరియా ఆసుపత్రి వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆస్పత్రి సూపర్డెంట్ శ్రీనివాస్ సమరద్ కోరారు.

## విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలి




**హాలియా,మే24(ప్రజా జ్యోతి) :** వృత్తి నైపుణ్యంతో పాటు ఉపాధ్యాయులు విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని అనుముల మండలం విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. శనివారం అనుముల మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని అన్నారు. ప్రాథమిక విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించడం కోసం వారం రోజుల శిక్షణలో ఉపాధ్యాయులకు ప్రాథమిక అభ్యాస అధ్యయన భోదన అమలు చేయట కోసం మెలుకువలు,నైపుణ్యాలు,గణిత సామర్థ్యాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ మద్దెల ప్రసాద్,మంచి కంటి మధు,కట్ట మధు,వీరా సింగ్, సైదిరెడ్డి,హరి వర్ధన్,సంధ్య భాను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలి




**హాలియా,మే24(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు దీరావత్ రవి నాయక్ హాలియా పట్టణంలో ప్రారంభించారు. శనివారం హాలియా పట్టణంలోని విశ్రాంత భవనంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామావత్ జవహర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమానికి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు ఆంగోతి సరిత వ్యవస్థాపక అధ్యక్షుడు రవి నాయక్ హాజరై మాట్లాడుతూ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ గ్రామపం చాయతీలుగా ఏర్పాటు చేసి తండాలను అభివృద్ధి చేయాలని కోరారు.గిరిజనులను చైతన్యవంతులుగా తయారుచేసి వారి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచా ్చరు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో గిరిజన విద్యార్థులకు విద్యా హక్కు చట్ట ప్రకారం 26 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్ర మంలో కుర్ర శంకర్ నాయక్,రామావత్ నరేష్,నేరావత్ భాస్కర్ నాయక్, శ్రీను నాయక్, అశోక్ నాయక్,చంద్రుడు నాయక్, రాజు నాయక్,బాబు నాయక్, రమేష్ నాయక్,దేవేందర్ నాయక్, ప్రదీప్ నాయక్,రాముల నాయక్, శివ నాయక్,చిట్టిబాబు,కిరణ్ నాయక్,లాల్ సింగ్,మునిలాల్, హచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30న కలెక్టర్ కార్యాలయం ముందు ఉపాధి కూలీల ధర్నా

- రోజుకు 600 రూపాయల ఇవ్వాలి
- సంవత్సరంలో 200 రోజులు పనులు కల్పించాలి
- కూలీ చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి
- ఫీల్డ్ అసిస్టెంట్లు వేతనాలు చెల్లించాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసాచారి



**సంస్థాన్ నారాయణపురం,మే 24, (ప్రజాజ్యోతి) :** ఉపాధి హామీ కూలీల సమస్యలపై ఈనెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుంటూరు శ్రీనివాసాచారి ప్రకటించారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామంలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న చోట శ్రీనివాసాచారి సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నదని ఆరోపించారు. రోజుకు 600 రూపాయల చొప్పున కూలి చెల్లించాలని, సంవత్సరానికి ?200 రోజులు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. పని చేసే సమయంలో కూలి చనిపోతే 10 లక్షల రూపాయల ను ఎక్స్గ్రేషియా గా చెల్లించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి అనేక నల్ల చట్టాలను తీసుకొచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా రైతులు కూలీలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తున్నారని వివరించారు. రైతులు కూలీలు తిరుగుబాటు చేయకుంటే కేంద్ర ప్రభుత్వం మరిన్ని నల్ల చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 30న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధి హామీ కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాచకొండ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చెరుకుపల్లి నరసింహ, ఉడుత గాలయ్య, కొమ్ము మల్లేశం, బాలగోని మల్లేశం, ఎడ్ల కేతమ్మ, పంగరెక్క కమలమ్మ, ఇందిరమ్మ, కనకమ్మ, అంజమ్మ, ముత్తమ్మ, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

## 11,500 నగదు లభ్యం, పోలీసుల అదుపులో ఒకరు,10మంది పలాయనం


**మిర్యాలగూడ, మే 24,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డి గూడెం శివారులో మూసీ నది పరివాహక ప్రాంతంలో గుట్టుగా పేకాట ఆడుతున్న స్థావరంపై శుక్రవారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. పోలీసుల రాకను పసిగట్టిన పదిమంది పేకాట రాయుళ్లు అక్కడ నుండి పారిపోగా పోలిశెట్టి అజయ్ కుమార్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనలో 11,500 రూపాయల నగదు లభించినట్లు, రూరల్ ఎస్సై ఎం. లక్ష్మయ్య తెలిపారు. మిగిలిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా నిత్య సహాయమాత పండుగ




**మునుగోడు: మే. 24. (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని కమ్మగూడెం యేసు నామకరణ దేవాలయంలో నిత్య సహాయ మాత పండుగ ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రోజ్ మెరియన్స్ సభ నుంచి గురువు భాగ్యరాజ్ పాల్గొని దివ్యబలి పూజ సమర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రార్థన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన సంవత్సర కాలమంతా కలిగిన మేలులకు కృతజ్ఞతగా నిత్య సహాయమాత పండుగ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ పూజా కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి,సంఘం బలోపేతానికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.నిత్య సహాయమాత సందేశాన్ని భక్తులకు వివరించారు.సాయంకాలం వేళ గ్రామ పురవీధులలో నిత్య సహాయ మాత విగ్రహాన్ని నూతనంగా ఏర్పాటు చేసిన తేరులో ప్రదక్షిణంగా ఊరేగించారు. నూతనంగా ఏర్పాటు చేసిన తేరును రావెల రమేష్ బాబు మేరి కుటుంబ సభ్యులు దేవాలయానికి బహుకరించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను దేవాలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు.దివ్యబలి పూజ అనంతరం ఏర్పాటు చేసిన విందు భోజనాన్ని మండల కేంద్రానికి చెందిన చెన్నోజు రాజు రమాదేవి దంపతులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దాతలకి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మత గురువులు ప్రతాప్, ధనరాజ్,రాయప్ప, చిన్నయ్య,అంతోని, గ్రామస్తులు మార్నేని ప్రభాకర్,సాగర్,మధు,సుధాకర్,తంబి,జోసఫ్, రాజా,భాస్కర్,రవి, లూర్ధురాజు,విజయ్, ఆరోగ్యం,ప్రకాష్, జ్వాకిమ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ ఎస్ కిరణ్మయి



**చండూరు/ మే 24 (ప్రజా జ్యోతి):** చండూరు మండలం తాసిల్దార్ కార్యాలయం లో శనివారము చండూరు ఎమ్మార్వో గా యస్ కిరణ్మయి నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. నాగర్ కర్నూల్ ఎమ్మార్వో గా పనిచేసిన ఎస్ కిరణ్మయి బదిలీపై చండూరు తాసిల్దార్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీలో భాగంగా నాగర్ కర్నూల్ నుండి బదిలీ అయి చండూరుకి వచ్చానని ఇక్కడ రైతుల భూ సమస్యలు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని ఎవరైనా సమస్యలపై మధ్యవర్తులతో కాకుండా నేరుగా తాసిల్దార్ ను కలువ వచ్చు అని ఆమె అన్నారు.విషయం తెలుసుకున్న చండూరు మండల ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలుపుతూ ఆహ్వానించారు.

# బైక్ అదుపు తప్పి యువకులకు గాయాలు



**గరిడేపల్లి,మే 24(ప్రజా జ్యోతి):** బైక్ అదుపు తప్పి ఇద్దరికీ గాయాలైన సంఘటన గరిడేపల్లి మండలం చంద్రయ్యగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గరిడేపల్లి కి చెందిన సొంటి గోపి,పంతంగి గోపి ఇద్దరు యువకులు జాన్ పహాడ్ లో తన స్నేహితుడి పెళ్లికి వెళ్లి వస్తుండగా బైక్ అదుపుతప్పి కొబ్బరి చెట్టుకు ఢీ కొనగా గాయాలయ్యాయి.ఇద్దరినీ అంబులెన్స్ లో హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.సొంటి గోపికి తలకి గాయాలు గట్టిగా అవ్వగా,పంతంగి గోపికి కాలు విరిగి,వీపుకి దెబ్బ తగలడం జరిగింది.ఇద్దరినీ హుజూర్నగర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా సొంటి గోపికి సీరియస్ గా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించినట్లు తెలిపారు.

# పాఠశాలలు ఉన్న ప్రారంభం నాటికి పాఠ్యపుస్తకాలు అందించాలి

- పెండింగ్ లో ఉన్న సప్లమెంటరీ మంజూరు చేయాలి
- డిఈవో అశోక్ కు యుటిఎఫ్ కోదాడ డివిజన్ వినతిపత్రం



**కోదాడ టౌన్ ,మే 24 ( ప్రజా జ్యోతి):** పాఠశాలలో ప్రారంభమయ్యే తేదీ జూన్ 12 నాటికి పాఠ్యపుస్తకాలు, ఉచిత దుస్తులు, నోటు పుస్తకాలు పాఠశాలలకు చేర్చాలని టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. శనివారం కోదాడ కట్టా సాయి భవాని మెమోరియల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో మండల స్థాయి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ శిభిరం సంరక్షణ నిమిత్తం హాజరైన డీఈవో అశోక్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. పాఠ్య పుస్తకాలు ఆలస్యం కావడం మూలంగా విద్యార్థుల చదువుకుంటూ పడుతుందని అధికారులు జాప్యం చేయకుండా సర్పంచ్ చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణలో భాగంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సూర్యాపేట జిల్లాలో మే 25 నుండి 30 వరకు జరిగే బడిబాట ప్రచార జాత కు సమాజంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ కోదాడ డివిజన్ కార్యదర్శి నాగేశ్వరరావు నడిగూడెం మండల ప్రధాన కార్యదర్శి తోడేటి బాబు, చింతలపాలెం మండల కన్వీనర్ బ్రహ్మయ్య సీనియర్ నాయకులు సనత్ కుమార్, శ్రీనివాస్ రావు, ఓంకార్, ఎం శ్రీనివాసరావు, ఉపేందర్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎల్బీసీ పనులను పునః ప్రారంభించి

# మా హాయంలోనే పూర్తి చేస్తాం

**- 44 కిలోమీటర్ల ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం భూమిని డెన్మార్క్ నుండి హెలికాప్టర్ తెప్పించి ఎలక్ట్రో మాగ్నెటిక్ సర్వే చేయించనున్నాం**

**- కృష్ణా నది జలాల్లో 70% తెలంగాణకు ఇవ్వాలని కృష్ణ బచావత్ ట్రిబ్యునల్ ముందు ఉంచాం**

**- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు ఇచ్చేలా ప్రాధాన్యత క్రమంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులను పూర్తి చేస్తాం**

**- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



**నల్గొండ మే 24(ప్రజాజ్యోతి ప్రతినిధి):** గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కూలిపోయిన ఎస్ ఎల్ బి సి పనులను పునః ప్రారంభించి తమ హయాంలోనే పూర్తి చేసి సాగునీరు అందిస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గంలోని అయిటిపాముల వద్ద 100 కోట్ల రూపాయలతో చేపట్టనున్న ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ పనులపై స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి సమీక్షించారు. ఎస్ ఎల్ బి సి సొరంగం వెళుతున్న 44 కిలోమీటర్ల భూమిని ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ సర్వే చేయించేందుకు డెన్మార్క్ నుండి హెలికాప్టర్ తెప్పించి లైడార్ సర్వే చేయించనున్నట్లు తెలిపారు .ప్రస్తుతం జరుగుతున్న టన్నెల్ పనులు ప్రపంచంలోనే అత్యంత ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కృష్ణ, గోదావరి నది జలాల లో ఉమ్మడి మహబూబ్నగర్, నల్గొండ ,ఖమ్మం రైతాంగంతో పాటు, రాష్ట్ర రైతాంగానికి నష్టం జరిగిందని అన్నారు. కృష్ణ బచావత్ ట్రిబ్యూనల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 811 టీఎంసీలు కేటాయిస్తే, గత ప్రభుత్వ హయంలో 512 ఎంసీలు ఆంధ్రకు, 299 టిఎంసిలు తెలంగాణకు సరిపోతుందని రాతపూర్వకంగా ఇచ్చారని,తాము అధికారంలోకి వచ్చాక ఈ కేటాయింపులను పునః సమీక్షించి కృష్ణాజిల్లాలో 70% తెలంగాణకు ఇవ్వాలని బచావత్ ట్రిబ్యునల్ ముందు ఉంచడంతోపాటు, గతంలో ఇచ్చిన తీర్పు కేసును రీ ఓపెన్ చేయించినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పై పెట్టిన లక్ష కోట్ల ధనం వృధా అయిందని, కాలేశ్వరం కూలిపోయినప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ చరిత్రలో లేని విధంగా ఈ ఖరీఫ్లో 153 లక్షల మెట్రిక్ టన్నులు, యాసంగిలో 130 లక్షల మెట్రిక్ టన్నులు, మొత్తం 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి భారతదేశంలోనే తెలంగాణ చరిత్ర సృష్టించిందని తెలిపారు. తుమ్మడి హట్టి వద్ద 38 వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టు కట్టేందుకు రాజశేఖర్ రెడ్డి హయాంలో శంకుస్థాపన చేయగా, గత ప్రభుత్వం దీన్ని మూడింతలు పెంచి తుమ్మడిహట్టి నుండి మేడిగడ్డకు మార్చిందని తుమ్మిడి హట్టిలో ప్రాజెక్టు నిర్మించకపోవడం వల్ల 62 వేల కోట్ల రూపాయలు వృధా అయ్యిందని, ఒకవేళ ఈ 62, 000 కోట్లు ఆదా అయి ఉంటే ఈ మొత్తంతో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు అవకాశం ఉండేదని తెలిపారు. తాము ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత పారదర్శకంగా పనులు చేస్తున్నామని, కాలేశ్వరంపై విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేయడమే కాకుండా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో విచారణ చేపట్టామని, జస్టిస్ పినాకిని చంద్రఘోష్ నేతృత్వంలో విచారణకు ఆదేశించామని అన్నారు. రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చేలా ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని, నీటిపారుదల శాఖను పటిష్టం చేయడంలో భాగంగా 1100 మంది ఇంజనీర్లను, 1800 మంది లస్కర్లను నియమించామని తెలిపారు. తమ ప్రభుత్వ హాయంలోనే పాలమూరు- రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, ఎస్ఎల బీసీ, డిండి తదితర ప్రాజెక్టులన్ని పూర్తి చేసి సస్యశ్యామలం చేస్తామని అన్నారు. అయిటి పాముల లిఫ్ట్ ఇరిగేషన్ ను డిసెంబర్ లోగా పూర్తిచేసి 8000 ఎకరాలకు సాగు నిరంధించనున్నట్లు మంత్రి వెల్లడించారు. డిస్ట్రిబ్యూటరీ కెనాల్ విషయంలో రైతులతో చర్చించి ఓపెన్ కాలువ లేదా పైపుల ద్వారా ఒక నిర్ణయం తీసుకోవాలని ఆయన స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశంకు సూచించారు. భూసేకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నదని, భూసేకరణ సాధ్యం కాకపోతే పైప్లైన్ ద్వారా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు రైతులతో మాట్లాడి ఒప్పించాలని కోరారు. ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తికి ఏజెన్సీ అధిక ప్రాధాన్య పెంచి డిసెంబర్ లోపు పూర్తిచేసేలా చూడాలన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోకి వచ్చే గంధమల్ల లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ సమస్యను దృష్టిలో ఉంచుకొని లిఫ్ట్ ఇరిగేషన్ సామర్థ్యాన్ని తగ్గించి పనులు ప్రారంభించేలా ఆదేశించడం జరిగిందని బుణ్యాధిగాని కాలువ, ధర్మారెడ్డి కాల్వ,పిల్లయి పల్లి కాల్వలకు 500 కోట్లు మంజూరు చేసి ఇటీవలే హైదరాబాద్లో సమావేశాన్ని నిర్వహించి ఈ మూడు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టామన్నారు. అలాగే బసవపూర్ ఇరిగేషన్ భూ సేకరణకు వచ్చే నెలలో అవసరమైన నిధులను మంజూరు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. దిండి ఎత్తిపోతల పథకానికి 1800 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలవడం జరిగిందని, దున్నపోతుల గండిబోత్తలపాలెం తోపాటు, కృష్ణా నదిపై చేపట్టిన అన్ని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ఐటిపాముల ఎత్తిపోతల పథకం కు ఆసిఫ్ నగర్ నుండి లింక్ చేయాలని, నవంబర్ డిసెంబర్ లోపు ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఐటిపాములతో పాటు, బసవపురం గంధమల్ల పై దృష్టి సారించి సాగునీరు అందిస్తే 50, 000 ఎకరాలకు నీరు వస్తుందని, అలాగే బ్రాహ్మణ వెల్లేముల, ధర్మారెడ్డి కాలువ, పిల్లాయపల్లి కాలువ, బునియాది గాని కాలువ తదితర లిఫ్ట ద్వారా నకిరికల్ ప్రాంతానికి రెండు లక్షల ఎకరాలకు సాగునీరు రానుందని తెలిపారు. పిల్లాయిపల్లి కాలువ ద్వారా చెరువులు నింపే అవకాశాన్ని కల్పించాలని కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు భక్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తే 8000 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. శాసనమండలి సభ్యులు శంకర నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు లిఫ్ట్ ఇరిగేషన్లు, ప్రాజెక్టుల పూర్తి కికృషి చేస్తున్నదని, ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మూడు మండలాలకు తాగునీరు అందించేందుకు అవకాశం ఉందని తెలిపారు. నల్గొండ జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కట్టంగూర్, నకిరేకల్, శాలిగౌరారం మండలాల్లోని 8 వేల ఎకరాలకు సాగునీరు అందనుందని, ఓపెన్ కెనాల్ ద్వారా సాగునీరు అందించేందుకు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ కు 101 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, 200 ఎకరాల భూసేకరణ అవసరం ఉందని, ఇందుకు రైతులు సహకరిస్తే డిసెంబర్ లోపే ప్రాజెక్టును పూర్తి చేయొచ్చని తెలిపారు. అంతకు ముందు మంత్రి లిఫ్ట్ ఇరిగేషన్ చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించడమే కాకుండా, ఇరిగేషన్ శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించారు. ఉదయ సముద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ వివరాలు మంత్రికి తెలియజేశారు. కాగా ఇరిగేషన్ ఇంజనీర్లు, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, స్థానిక తహసిల్దార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఫ్యాన్సీ నెంబర్ దక్కించుకున్న రామినేని శ్రీనివాసరావు

### ఫ్యాన్సీ నెంబర్ కోసం 3, 50,999 చెల్లించిన రామినేని



**కోదాడ టౌన్, మే 24( ప్రజా జ్యోతి):** కాసుల వర్షం కురిపుంచిన TG29A 9999 నెంబర్ ఫ్యాన్సీ నెంబర్ ల కోసం వ్యాపారవేత్తలు, రాజకీయ ప్రముఖులు లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. ప్రత్యేక గుర్తింపు కోసం కొందరు సెంటిమెంట్ కోసం మరికొందరు తమకు కలిసి వచ్చే నెంబర్లను పొందుతున్నారు. కోదాడ పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు ఇటీవల నూతనంగా కొనుగోలు చేసిన తన టయోటా ఫార్చునర్ లెజెండ్ కారు నెంబర్ కోసం ఏకంగా లక్షల రూపాయలు ఖర్చు చేశారు. శనివారం కోదాడ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ కార్యాలయంలో ఆన్లైన్ బిడ్డింగ్ లో %ట+29ూ% 9999 నెంబర్ కు రికార్డు స్థాయిలో 3,50,999 ఆన్లైన్లో ప్రభుత్వానికి చెల్లించి తనకు నచ్చిన నెంబర్ ను దక్కించుకున్నారు. కారణం ఏదైనా ఫ్యాన్సీ నెంబర్ వేలంతో ప్రభుత్వానికి కాసుల వర్షం కురుస్తుంది.

## నరేందర్ కు నివాళులర్పించిన తుమ్మల నాగేశ్వరరావు



**చిట్యాల మే 24(ప్రజా జ్యోతి):** చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన వెంకటేశ్వరావు రెండో కుమారుడు నరేందర్(56) గత గత పది రోజుల రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో శనివారం నేరడకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు చేరుకుని నరేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి తండ్రి వెంకటేశ్వరావును ఆయన పరామర్శించారు. ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు దుబ్బాక నర్సింహ్మారెడ్డి, సుంకరి మల్లేష్ గౌడ్, దుబ్బాక వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై అండర్ ప్రాసింగ్ కోసం అఖిలపక్ష సమావేశం

**చిట్యాల మే 24(ప్రజా జ్యోతి) :** ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్డు ప్రమాదాల నివారణకు గాను చిట్యాల పట్టణ%శీ%లో 65 వ జాతీయ రహదారిపై మూడు చోట్ల అండర్ పాసింగ్ లను ఏర్పాటు చేయాలని శనివారం చిట్యాల మున్సిపాలిటి కార్యాలయంలో నిర్వహించిన ఆఖిల పక్ష నాయకుల సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. చిట్యాల మున్సిపాలిటీలో శనివారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుతం జాతీయ రహదారిపై నిర్మించిన మట్టికట్టపై ఒకే అండర్ పాసింగ్ ఇవ్వటంతో పట్టణ ప్రజలంతా ఊరంతా తిరగాడాల్సి వస్తుందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అండర్ పాసింగ్ ను మూడు చోట్ల ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులను, అధికారులను కోరారు. మూడు చోట్లు అండర్ పాసింగ్ నిర్మాణాలను చేప్పటేందుకుగాను సహకరించాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర మంత్రులను, ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసి సమస్యను పరిష్కారించాలని ఈ మెరకు సమావేశంలో తీర్మానం చేశారు. నారబోయిన శ్రీనువాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి , డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి క్రిష్ణ. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పోన్నం లక్ష్మయ్యగౌడ్, పోల్లేపల్లి సత్యనారాయణ, బీజేపీ జిల్లా నాయకులు చికిలంమెట్ల ఆశోక్, మాస శ్రీనువాస్, నాయకులు గుండెబోయిన సైదులు, మేడి శంకర్, బొబ్బిల శివ శంకర్ రెడ్డి,కొంపెల్లి అశోక్, జనుకల లింగస్వామి. దేశపాక రాజేష్, బోబ్బల రాంరెడ్డి చోల్లేటి శ్రీకాంత్, ఆగు అశోక్ పాల్గొన్నారు..

